27 March 2014

This Question Paper contains 2 Printed Pages.

**01T(A)**

# TELUGU, Paper - I

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part-A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part-B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part-A**.*

---

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 30***

**I.** ఈ క్రింది వానిలో **ఒక** పద్యానికి ప్రతిపదార్థము వ్రాయుము. **4**

**1.** కొడుకుల బ్రహ్మవిత్తములఁ గోరిన యట్టుల వీరి నల్వురం
బడసితి నిమ్మహాత్ముల నపాయము నొందక యుండఁ బెంచుచున్
నడపుమటంచు నన్ను మునినాథుఁడు మీ జనకుండు పంచి యి
ప్పుడ యెటయేనిఁ బోయె హుతభుక్ప్రళయంబు దలంప కక్కటా!

**2.** ఇరులు నిశాసతీ భుజములెక్కి, శిరమ్మున నిక్కి, తారకా
తరుణి కపోలపాళికలు తాకి, విహాయసవీధి ప్రాకి, చం
దురు పయిపోకి భూమిధర దుర్గమ వీధులదూకి మెల్లగా
ధరపయి కాలుమోపిన వుదారములై హరినీలకాంతులన్.

**II.** ఈ క్రింది వానిలో **ఒక** పద్యానికి భావము వ్రాయుము. **2**

**3.** ఎక్కడి యరుణాస్పదపుర?
మెక్కడితుహినాద్రి? క్రొవ్వి యే రాఁ దగునే?
యక్కట! మును సనుదెంచిన
ది క్కిది యని యెఱుఁగ, వెడలు తెరు వెయ్యదియో?

**4.** పసులకు నొడ్డిన వలయ్యె,
మసఁగినయవ్వాన పశుసమాజము నెల్లన్
బసగరగొని యంతటఁ బో,
క సమస్తప్రాణిబాధకంబై పేర్చెన్.

III. (ఎ) ఈ క్రింది వానిలో **ఒకదానికి** అర్థ సందర్భము వ్రాయుము. 2

5. ఇట్లు పొలివైచితె? మిన్నులు పడ్డచోట.

6. ఆ చోట వర్థింపు మమర జన్మము నీది.

(బి) ఈ క్రింది వానిలో **ఒకదానికి** అర్థ సందర్భము వ్రాయుము. 2

7. అంత చిత్రంగా ఉంటాయి మన సంబంధ బాంధవ్యాలు.

8. నా జీవితంలో అది ఒక సువర్ణావకాశం.

IV. ఈ క్రింది వానిలో **ఒక** పద్యాన్ని పాదభంగము కాకుండా వ్రాయుము. 2

9. ఆకాశంబున నుండి .................. వివేక భ్రష్ట సంపాతముల్.

10. ఎవరో మోక్షము .................. బుట్టి లేడెవ్వడున్.

V. ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** పది వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయుము. 2×4=8

11. ప్రకృతి వైపరీత్యాలు ప్రజలనెలా బాధిస్తాయి?

12. మహాత్ముడు జాతికిచ్చిన సందేశం ఏమిటి?

13. 'గీతాంజలి' కవిత ద్వారా కవి అందించిన సందేశమేమిటి?

VI. ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** పది వాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయుము. 2×4=8

14. 'అంపకాలు' పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయండి.

15. నవీన నాగరికత, వింకిల్ మరణానికి ఎలా కారణమయింది?

16. రోషనార నాటక ప్రదర్శనలో రసాభాస పరిస్థితిని స్థానం వారు ఎలా సరిదిద్దారు?

VII. ఈ క్రింది ప్రక్రియలలో **ఒకదానిని** గురించి వ్రాయుము. 2

17. ఇతిహాస కవిత

18. వార్తా వ్యాఖ్య

---